నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 6 మార్చి 2026

పేజీలు 11

శంకరా... ఎర్రమట్టి లోడెత్తే టైమెందా...!!?

పార్ట్-1

సత్యవేడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత ఉమ్మడిజిల్లాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలుగు దేశంపార్టీ అధిష్టానం శంకర్‌రెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమిస్తూ సత్యవేడును ఆయన చేతుల్లో పెట్టింది. ఇంకేముంది.. తాను సామంత రాజుగా తనకు తాను ఊహించుకుంటున్న శంకరుడు ప్రారంభంలో బాగానే ఉన్నాడు. రాను రాను అన్న సామెత గురించి ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఈ కోఆర్డినేటర్ కోట్లకు పడగలెత్తాలన్న ఆలోచనతో అందిన కాటికి దోచుకుంటున్నాడు. అందులో సీరియల్ నెంబర్ వన్ ఈ గ్రావెల్ మాఫియా.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సత్యవేడు నియోజకవర్గం నుంచి ఎర్రమట్టి టిప్పర్లకొద్ది తమిళనాడుకు తరలిపోయేది. ఫలితంగా రహదారులు ధ్వంసమయ్యేవి. దారిలో ఉన్న గ్రామాల ప్రజల ఇల్లు వాకిళ్లు సైతం దుమ్ము ధూళిమయమయ్యేవి. ప్రజావ్యతిరేకత తీవ్రమై గడిచిన ఎన్నికల్లో సత్యవేడులో టిడిపి

మిగతా 2లో

సత్యవేడులో అసత్య పాలన

కూటమి ప్రభుత్వానికి రెడ్డి పోటు

వైసీపీకి మించి గ్రావెల్ మాఫియా చెలరేగుతోందని ప్రజల్లో ఆగ్రహం...

సంజీవిని ప్రాజెక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:

పుంగనూరు నియోజకవర్గంలో సంజీవిని" ప్రాజెక్ట్ పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించిన సంజీవిని" ప్రాజెక్ట్ అమలుపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో సంజీవని ఫేజ్-2 విస్తరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాలవారీగా మెడికల్ ఆఫీసర్లతో సమావేశాలు నిర్వహించామన్నారు. సంజీవినిసెంటర్ ద్వారా ఓపీసేవలు, ఇంటి వద్ద నుంచే అపాయింట్మెంట్ సేవలు రిఫరల్ సేవలు అందించబడతాయని తెలిపారు. నిపుణులైన డాక్టర్స్‌తో ఆన్లైన్ సంప్రదింపులు, ఈ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ప్రతిఒక్కరూ వాటిని వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవిని ద్వారా రోగుల డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభమవుతుందని, దీంతో వైద్యులు రోగులతో ఎక్కువ సమయం గడపగలరన్నారు. రోగుల గత వైద్యచరిత్ర గతంలో ఏ సమస్యతో వచ్చారో వంటి వివరాలను సులభంగా పరిశీలించ వచ్చని తెలిపారు. అలాగే ఔషధాల స్టేటస్, వినియోగంలో ఉన్న మందుల వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఏఐ ఆధారిత "అంబియంట్ లిసనింగ్" టెక్నాల జీ, వ్యాధుల ఫాలో-అప్, అలాగే వ్యాధుల భారాన్ని అంచనా వేయడం వంటి అంశాలపై కూడా వివరించారు. ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలోని 12 పీహెచ్‌సీలు, యూపీ హెచ్‌సీలలో సంజీవిని సేవలు అమలులో ఉన్నాయని, వీటిలో 5 పీహెచ్‌సీలకు వి-పాడ్స్ ఎంపిక చేయబడినట్లు తెలిపారు. ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గం వేరే

మిగతా 2లో

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలు ప్రశంసనీయం

ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

8 లో

జన గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జన గణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమని జనగణన డైరెక్టర్ కె.నివాస్ ఐఏఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక ఎస్‌వి యూనివర్సిటీలోని ప్రకాశం భవన్‌లో ఏర్పాటు చేసిన మొదటి దశ 'గృహాలజాబితా, గృహవసతుల గణన' శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో జనగణన డైరెక్టర్ కె.నివాస్ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి పాల్గొన్నారు. జనగణన డైరెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమన్నారు. జనగణన ద్వారా సేకరించే ప్రతి సమాచారం దేశం, రాష్ట్రం, జిల్లా గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు. ఒక రాష్ట్రం లేదా దేశం అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైన ఆధారం జనగణన మాత్రమేనన్నారు.

జనగణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైనది

జనగణన డైరెక్టర్ కె.నివాస్

జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా.ఎస్.వెంకటేశ్వర్

అక్షరాస్యత రేటు, లింగ నిష్పత్తి, జనాభాసంఖ్య వంటి కీలక అంశాలు అన్నీ జనగణన ఆధారంగానే నిర్ణయించబడతాయని ప్రతి ఎన్యూమరేటర్ సేకరించే సమాచారం ఎంతో విలువైనదన్నారు. జనగణన ప్రక్రియ 1872 సంవత్సరం నుంచి కొనసాగుతుండగా ఇప్పటివరకు అనేకసార్లు నిర్వహించబడిందని, ప్రతి దశలోనూ

మిగతా 2లో

అంతర్జాతీయ పారా అథ్లెటిక్‌కు బాలాజీ

పుత్తూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ అంధుల క్రీడాకారుల, అంధత్వ శాతం పరీక్ష నిర్వహణ(అసిస్టెంట్ క్లాస్ ఫైర్)గా బాధ్యతలకు పుత్తూరుకు చెందిన కోటకొండ బాలాజీని పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఎంపిక చేసింది. ఈనెల 8 నుండి 13వ తేదీ వరకు న్యూఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో వివిధ దేశాల నుంచి అంధుల క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరి అంధత్వ శాతం పరీక్షించడానికి మెడికల్ క్లాసిఫైయర్ అసిస్టెంట్‌గా బాలాజీ వ్యవహరిస్తారు. ప్రస్తుతం ఆయన పుత్తూరులోని అన్నాగౌరీ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో ఆపీటోమెట్రిస్ట్‌గా పనిచేస్తున్నారు. అంతర్జాతీయస్థాయిలో అంధుల క్రీడలకు పుత్తూరువాసి అసిస్టెంట్ క్లాసిఫైయర్‌గా బాధ్యతలునిర్వర్తించడం గర్వకారణమన్నారు.

చీలంపల్లిలో ప్రభుత్వ అవసరాలకు భూమి కేటాయించాలి

బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని చీలంపల్లి గ్రామస్థులు తహసీల్దారుకు విన్నప పత్రం సమర్పించారు. మండలంలోని కమ్మనపల్లి పంచాయతీ పరిధిలో, కమ్మనపల్లి రెవెన్యూ లెక్క దాఖలాలోని సర్వే నంబరు 262లో 17.72 సెంట్ల వాగు పోరంబోకు భూమి ఉన్నట్లు తెలిపారు. గతంలో ఈ భూమిలో కొంత భాగాన్ని గ్రామస్థులకు వ్యవసాయ భూమిగా పట్టాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ పాఠశాల భవనాలు రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకునే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వివరించారు. దీంతో పిల్లల విద్యాభ్యాసం, పోషకాహార కేంద్రాల నిర్వహణకుఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.కావున గ్రామస్థులకు మంజూరు చేసిన వ్యవసాయ పట్టాలను రద్దు చేసి, ఆ భూమిని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. తహసీల్దారు కార్యాలయానికి గ్రామ ప్రజలు సమూహంగా వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపైన తహసిల్దార్ ప్రసన్నకుమార్‌ను విచారణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి తగినచర్యలు తీసుకుంటామన్నారు.

టపాసుల గోడౌన్ తనిఖీ

కార్వేటి నగరం: మేజర్‌న్యూస్: మండలంలోని నాలుగు టపాసుల గోడౌన్లను అధికారులు గురువారం తనిఖీ చేశారు. మండలంలోని చింతతోపులోని వినాయక ట్రేడర్స్ టికేయం పేట పాదిరి కుప్పం, కార్వేటినగరంలో గల మరో గోడౌన్ విక్రయకేంద్రం నిల్వ ఉంచుతున్న గదులను అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా ఉండి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు యజమానులకు సూచించారు. తసిల్దార్ నాగరాజు లేబర్ ఆఫీసర్ మధుబాబు, ఎస్ఐ తేజస్విని అగ్నిమాపక ఎస్సై టి కృష్ణయ్య పాల్గొన్నారు.

శంకరా.. ఎర్రమట్టి లోడెత్తేటైమైందా..!!?

(మొదటిపేజీ తరువాయి)

గెలిచినప్పటికీ.. ప్రస్తుత కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి వ్యవహార శైలితో వైసిపికి మించి వ్యతిరేకత వస్తోందన్నది నిష్ఠూర సత్యం.

కూటమి ప్రభుత్వానికి రెడ్డి పోటు... ఎవరు నమ్మిన్నా.. నమ్మకపోయినా.. ఇది యదార్థం. కూటమి ప్రభుత్వానికి రెడ్డి పోటు అంటూ సత్యవేడు ప్రజలు తమ ఆగ్రహాన్ని అనుచుకుంటూ.. వ్యంగ విమర్శలు చేస్తున్నారు. వైసిపి హయాంలోని మట్టి మాఫియాని తన చెప్పు చేతుల్లోకి తీసుకొని టిప్పర్కు రూ.1500కు పైగా వసూలు చేస్తూ.. పచ్చటి గ్రామాలలోని మట్టిని తోడేస్తూ చెరువులను చేస్తున్నారు. తాను చెప్పిందే ఫైనల్‌గా శంకర్ రెడ్డి వ్యవహరిస్తుండడంతో అధికారుల సైతం ఏమీ చేయలేని దుస్థితి నెలకొంది. సత్యవేడు కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి వ్యవహారశైలి పట్ల సత్యవేడు ప్రజల అసహనాన్ని.. ప్రతిపక్ష పార్టీల ఆగ్రహాన్ని.. శంకర్ రెడ్డి అక్రమ వ్యవహారాలన్నిటిని.. ఆధారాలతో నేటి దినపత్రిక సూర్యపాఠకుల ముందుకు తీసుకు రాబోతోంది.

సంజీవిని ప్రాజెక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాకు మారిన నేపథ్యంలో, ఇక్కడ సంజీవిని ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసి, భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో ప్రారంభమైనప్పుడు అక్కడి సిబ్బందికి శిక్షణలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిపిఎంఒ డాక్టర్ ప్రవీణ కాన్టి ట్యుయెన్సీ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్, సంజీవిని కోఆర్డినే టర్ ప్రసాద్, వివిధ పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల జోలికి రావొద్దు

క్రిమినల్ కేసులు తప్పవు

అక్రమార్కులకు వీఆర్వో రవీంద్రనాయక్ హెచ్చరిక

యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యత అని నెరబైలు వీఆర్వో రవీంద్ర నాయక్ అన్నారు. ప్రభుత్వ భూముల జోలికి రావొద్దంటూ అక్రమార్కులను హెచ్చరించారు. గురువారం యర్రావారిపాలెం తహసీల్దార్ వాసుదేవకుమార్ ఆదేశాలతో నెరబైలు రెవెన్యూ గ్రామంలో వివిధ చోట్ల అక్రమాలకు గురైన ప్రభుత్వ భూమికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సర్వే నెంబరు 438, 44/3, 1609/4లో ఆక్రమణకు గురైన సర్కార్ భూమిలో హెచ్చరిక బోర్డులు పెట్టారు. తిరిగి ఆక్రమణకు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భావితరాల ప్రయోజనా లకు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఆక్రమించే ప్రయత్నం చేసినా, రికార్డులు తారుమారు చేయాలని ప్రయత్నించినా కఠినమైన క్రిమినల్ కేసులు తప్పవని రవీంద్ర నాయక్ హెచ్చరించారు.

జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

దేశ ప్రణాళికలు రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆర్థిక నిధుల కేటాయింపులో కూడా జనాభా ఒక ప్రధాన ప్రమాణంగా ఉండటంతో ప్రతివ్యక్తిని లెక్కించడం చాలా ముఖ్యమని వివరించారు. ఎన్యూమరేటర్లు కొంతమంది వ్యక్తులను లెక్కించకుండా వదిలేస్తే అది పెద్ద మొత్తంలో జనాభా తగ్గినట్లుగా నమోదవుతుందని దీని ప్రభావంగా రాష్ట్రానికి రావాల్సి న వేల కోట్ల రూపాయల నిధులు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని, అందువల్ల గతంలో లాగా ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పట్టదని, సాధారణంగా ఏడాది పట్టే ప్రక్రియ ఇప్పుడు డిజిటల్ విధానంలో సుమారు ఆరు నెలల్లోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. కులగణన (కాస్ట్ సెన్సస్) కూడా నిర్వహించబడనున్నందున అది సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం యొక్క నిజమైన జనాభా వివరాలు తెలిసినప్పుడే సరైన ప్రాతినిధ్యం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమవుతుందని వివరించారు. జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఎన్యూమరేటర్ బాధ్యతగా తీసుకొని, ప్రతి ఒక వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించాలన్నారు. ఈ ప్రక్రియను నిజమైన "నేషన్ బిల్డింగ్ ఎక్సర్సైజ్"గా భావించి అందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత మూడు రోజులుగా జనగణన కార్యక్రమంపై ఎంతో శ్రద్ధగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ట్రైనింగ్‌తో పాటు హ్యాండ్స్-ఆన్ సెషన్స్ కూడా చిన్న చిన్న గ్రూపులుగా నిర్వహించడం జరిగిందన్నారు. మన జిల్లాను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఈ జన గణన ఆపరేషన్‌కు ఎంత ప్రాముఖ్యత కలదో మనందరికీ స్పష్టంగా తెలుస్తోందన్నారు. చట్టబద్ధమైన ఈ జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకని అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని, ముఖ్యంగా చార్జ్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వచ్చే సందేహాలను చార్జ్ ఆఫీసర్స్ ముందుగా పరిష్కరించేలా సబ్జెక్ట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి చిన్న సమస్యకైనా ఉన్నతాధికారులను సంప్రదించాల్సిన అవసరం లేకుండాస్వయంగా ఎన్యూమరేటర్లకు మార్గనిర్దేశనం చేయగలిగేలా ఉండాలన్నారు.

జన గణన కార్యక్రమం ప్రారంభానికి ఇప్పుడు చాలా తక్కువ సమయం మాత్రమే ఉందని ఏప్రిల్ 16 నుండి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభమవుతుందని , మే 1 నుండి హౌస్ లిస్టింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని అందువల్ల అందించే మెటీరియల్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్‌కు చార్జ్ ఆఫీసర్లలు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. జన గణన సమయంలో ముఖ్యమైన అంశం ప్రజల నమ్మకమని ప్రతి ఇంటి వద్దకు వెళ్లే సమయంలో వారు చెప్పే సమాచారాన్ని గౌరవంగా స్వీకరించాలని వారి వ్యక్తిగత వివరాలు ఎటువంటి ఇతర ప్రయోజనాలకు ఉపయోగించబడవని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారు చెప్పిన సమాచారాన్ని నిజాయితీగా నమోదు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖుల సహకారం కూడా తీసుకుంటే మంచి డేటా సేకరించడం సులభం అవుతుందన్నారు. జన గణన చేపట్టనున్న ప్రాంతాలలో ముందుగానే సమాచారం ఇవ్వాలని వాట్సాప్ గ్రూపులు వంటి ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలను ఉపయోగించి, ఏ రోజు మరియు ఏ సమయానికి మీరు వారి ప్రాంతానికి వస్తున్నారో ముందుగా తెలియజేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని తద్వారా ప్రతి వ్యక్తిని జనగణనలో నమోదు చేయవచ్చన్నారు. ఎన్యూమరేటర్‌లు సూపర్వైజర్ లు క్షేత్ర స్థాయిలో చేసే పనిని చార్జ్ ఆఫీసర్లు సమర్థవంతంగా పర్యవేక్షించాలని, వారిపై అనవసర ఒత్తిడి లేకుండా, సానుకూలంగా ప్రోత్సహిస్తూ పనిచేయిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి తగిన రీతిలో పారితోషికం మరియు ఇతర సదుపాయాలు కల్పిస్తోందని, ఇది అందరికీ ఒక ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. జన గణన చేపట్టే ముందు మొదటగా హౌస్ లిస్టింగ్ హౌసింగ్ కార్యకలాపాలపై పూర్తి దృష్టి పెట్టాలని తర్వాతి దశలో జరిగే పాపులేషన్ ఎన్యూమరేషన్‌కు ఇంకా సమయం ఉందన్నారు. ఈ ట్రైనింగ్ నిర్వహణ ద్వారా మీరు అందరూ జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలరనే నమ్మకం ఏర్పడిందని తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సమన్వయంతో, ఎటువంటి తప్పులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆశిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, తిరుపతి, సూళ్ళురుపేట ఆర్‌డిఓలు రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దారులు, ఎంపిడిఓలు, జనగణన టీంలు, తదితరులు పాల్గొన్నారు.

డిఎన్ఆర్‌లో రోటరీచే ఉగాది ప్రాశస్త్యం

గూడూరు, మేజర్‌న్యూస్: గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది ప్రాశస్త్యము కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో తాటిపర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో చేశారు. క్లబ్ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకుండా ఉండేందుకే పెద్దలు పండుగలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉగాది పండుగను ఎలా జరుపుకోవాలి, దాని యొక్క గొప్పతనం గురించి తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాఘవరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకంటి రామ్మోహన్ రావు, ట్రైని వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, నెలబల్లి సిద్ధారెడ్డి, కోదండ రామయ్య, ఎన్ కృష్ణంరాజు, సుబ్రహ్మణ్యం, సేగు శ్రీనివాసులు, బలరామిరెడ్డి, పాదర్తి ప్రసాద్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

సీఐ బాధ్యతలు స్వీకరణ

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇబ్రహీం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు పట్ల మండల ప్రజలు సహకరించాలన్నారు. మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

స్మశాన వాటికకు స్థల పరిశీలన

గుడిపాల, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మసముద్రం పంచాయతీ పరిధిలోని కొటూరు గ్రామంలో దహన సంస్కారాలకు సంబంధించిన స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ ప్రజలు గతంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో గుడిపాల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి కొటూరులో స్మశాన వాటిక కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవపత్ని దీపశ్రీ అనిల్, ధనసింగ్, మునిరత్నం, డాక్టర్ యాదవ్, దొరబాబు, యాదవ్, సురేష్, ఆన్నూ చల్లా, మార్కొండ యాదవ్, నగరాజ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

కర్లగట్ట రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ

శాంతిపురం, మేజర్‌న్యూస్: మండలంలోని కర్లగట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల కోసం 290 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని, ప్రతి రైతుకూ యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని తెలుగుదేశంపార్టీ యూనిట్ ఇంచార్జ్ గిరిధర్, నాయకులు తెలిపారు. తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన అన్ని అవసరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించడానికి రైతుల అవసరాలు తీర్చడానికి ముందు ఉంటారని అందులో భాగంగానే హంద్రీనీవా జలాలను కూడా కుప్పం వర్గానికి తరలించి అన్ని చెరువుల నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు చంద్ర, రుద్రప్ప, మురుగేష్, సచివాలయ సిబ్బంది ఏఈఓ అప్సర రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగం శ్రేయస్కరం:ఎస్ఐ

చిట్టమూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని ఎస్ఐ నాగరాజు తెలిపారు. గురువారం మండలంలోని తాడిమడు క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివరించి,విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని, బయటకు వచ్చేటపుడు రికార్డులు తప్పకుండా వెంట తెచ్చుకోవాలన్నారు. సరైనపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఎస్ఐతో పాటు శంకర్, సతీష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ

గూడూరు, మేజర్‌న్యూస్: త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణ్యచేశారు. గురువారం మద్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్, ఆంధ్రమహిళా మండలి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.రోహిణమ్మ విచ్చేశారు. శ్వేత జన్మదినం సందర్భంగా తల్లి మాధురి అందజేసిన నగదుతో పేద దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మాధురి, కార్యదర్శి, విష్ణు వందన, శశిరేఖ, రెడ్ సంస్థ సభ్యులు జానాసుధీర్, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీరామలో ఘనంగా తరంగ్

ప్రతిభతోనే ఉన్నత లక్ష్యాలు సాధిస్తారు : విసి రాణిసదాశివమూర్తి
విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వం రావాలి:చైర్మన్ రామిరెడ్డి
శ్రీరామ విద్యార్థులు గర్వపడే స్థాయికెదగాలి: అరవిందు కుమార్ రెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగివున్న ప్రతిభతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ, నూతన ఆలోచన విధానంలో ఆవిష్కరణలకు కృషి చేస్తూ తమ ఎంచుకున్న గమ్యస్థానానికి చేరువ చేస్తుందని ఎస్వి వేదిక్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ రాణి సదాశివమూర్తి పేర్కొన్నారు. కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో 18వ వార్షికోత్సవం పేరిట తరంగ్-2026ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకాగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందు కుమార్ రెడ్డితో కలసి జ్యోతి ప్రజ్వలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విసి రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక గొప్పటాలెంట్ అనేది దాగి ఉంటుందని, సమయాను సందర్భంగా ఆ విద్యార్థికి ఆ టాలెంట్ ఉపయోగపడినప్పుడు ఆ విద్యార్థి జీవితాన్ని గొప్ప స్థాయికి తీసుకువస్తుందన్నారు. శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల గడిచిన కాలంలో దేశం గర్వపడే విధంగా విద్యార్థులను తయారుచేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా దేశం పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రపంచానికి మార్గదర్శిగా మనదేశం మారుతుందన్నారు. శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెంరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక మంచి ఆశయాన్ని ఎంచుకొని దాని సాధన కోసం తపించి చదివిననాడు వారిలక్ష్యం తప్పకుండా నెరవేరుతుందన్నారు. సమాజంలో కీర్తింపబడే స్థానానికి తమ విద్యార్థులు ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉన్న వారిని కలవడానికి తాము ఎదురుచూసే రోజులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు, కోరికలకు అనుగుణంగా విద్యార్థులు మసులుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందు కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేసే చిన్న పొరబాట్లు కారణంగా వారి జీవితాలను అగాధంలోకి నెట్టి వేయడమే కాకుండా, వారిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులను కూడా ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్, ఎంబీఏ కోర్సులలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటుగా మెడళ్లను ప్రధానం చేశారు. అనంతరం ప్లే బ్యాక్ సింగర్స్ లిప్సిక భాష్యం, ఓంకార్ రాచమల్ల వారి సంగీత గానంతో విద్య విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్‌లో వికసిత్‌భారత్ పోటీలు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎమరాల్డ్స్ డిగ్రీకళాశాలలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడాశాఖ, మై భారత్ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించారు. ఎల్ఐసి రోడ్డులోని గురువారం ఎమరాల్డ్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి కళాశాల ఉపసంచాలకులు ఎన్.మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరుకాగా, పద్మావతి మహిళా వర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ లలిత, డాక్టర్ మాధవి, మై భారత్ జిల్లా అకౌంటెంట్ బాబురెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత భాగస్వామ్యంతోనే విభజిత్ భారత్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారి, స్వయంసంవృద్ధి, సాధించడానికి యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం చాలా మంచి విషయమని, ఇటువంటివి విద్యార్థినీ విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ పోటీలకు జిల్లాకు చెందిన వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు 140 మంది పాల్గొన్నారు. 50 ఏళ్ల ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే థీమ్ పై ఉపన్యాస పోటీలలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. వీటిలో ప్రతిభ కనపరిచిన 10 మంది విద్యార్థులను రాష్ట్రీయపోటీలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

ఆర్టీసి బస్టాండ్‌లో ఆర్వో ప్లాంట్

గూడూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ అనూష కూడ పాల్గొన్నారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రయాణికులకు అనేక వసతులు సమకూరుస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకంవల్ల ఆర్టీసీకి ఆదరణ పెరిగిందని త్వరలో నూతన బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. శుభమస్తు షాపింగ్ మాల్ సహకారంతో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేశామని బస్టాండ్‌లో ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రయాణికులకు అటు ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ యాజమాన్యం చూస్తుందన్నారు. ఇంచార్జ్ ఆర్డీఓ అనూష మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, అధికారులు, సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

యాదమరి భవిత కేంద్రముకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి చేయూత

యాదమరి, మేజర్‌న్యూస్: ఇండియన్ఆయిల్ కార్పొరేషన్, యాదమరి వారు తమ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని, దివ్యాంగ పిల్లలు కూడా సాధారణ విద్యార్థుల వలె చదువుల్లో చక్కగా రాణించాలని అందులో భాగంగా యాదమరి భవిత సెంటర్ లోని దివ్యాంగ పిల్లలకు 4 లక్షల రూపాయల విలువగల వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, బుద్ధి మాంద్యం పిల్లలకు కిట్లు, మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అందిస్తున్నామని ఐఓసి మేనేజర్లు హర్ష వర్ధన్, మురళిలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మద్యపట్ల వెంకటరమణ మాట్లాడుతూ ఐఓసీ సేవలను వారి మేనేజర్లను అభినందించారు. మానవసేవే మాధవసేవని, దివ్యాంగు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి వారికి అవసరమైన ఉపకరణాలు ఐఓసీ అందించడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదమర్రి మండల విద్యాశాఖ అధికారులు మహబూబ్ బాషా, హెచ్ఎల్ఎన్ ప్రసాద్, జిల్లా సహిత విద్య సమన్వయకర్త జగ్గుమధు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, భవిత సెంటర్ రిసోర్స్ పర్సన్లు ఉమా, మహేష్‌లు, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

– వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు.

తిరుమల మేజర్ న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం: కోయంబత్తూరు కు చెందిన సత్యనారాయణ దంపతులు గురువారం టీటీడి సిమ్స్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు డిప్యూటీ ఈవో లోకనాథంకు విరాళం డీడీని అందజేశారు.



జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 135 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ : జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా వాతావరణంలో జరుగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా గురువారం జిల్లాలో బయాలజీ పేపర్-I బ్యాక్‌లాగ్ విద్యార్థులు మ్యాథిమ్యాటిక్స్ పేపర్-II, జువాలజీ పేపర్-I మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 339 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్ఐఓ జి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 82 కేంద్రాలలో జనరల్ పరీక్షకు 6,848 మంది విద్యార్థులుకు గాను 6,509 మంది హాజరుకాగా 339 మంది గైర్హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్ష 14 కేంద్రాలలో 1,358 మంది విద్యార్థులుకు గాను 1,250 మంది విద్యార్థులు రాయగా 108 మంది విద్యార్థులు గైహజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల మేజర్న్యూస్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. విశ్వ ప్రసన్న తీర్థ స్వామీజీ , ఎమ్మెల్సీ దువాడ శ్రీనివాస్ మాధురి , మాజీ ఎంపీ కేశినేని నాని , బిగ్ బాస్ తనుజ లు వేరువేరుగా తదితరులు ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయంలో రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

పేద ప్రజల అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని ఈ దిశగా బ్యాంకర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిసిసి డిఎల్ఆర్ సి సమావేశం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంట రుణాలు, షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. పీఎం స్వనిధి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇలా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. అలాగే జిల్లాలో బ్యాంకుల శాఖలను పెంచమని సూచించారు. అనంతరం ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ బ్యాంకు ఏటీఎం సెక్యూరిటీ వ్యవస్థను మరింత మెరుగుపరచాల్సిన అవసరాన్ని ఎస్పీ ప్రస్తావించారు. ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీ వ్యవస్థలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలారమ్లు సెన్సార్లు సమర్థవంతంగా పనిచేయడం కోసం పరికరాలను సరికొత్తగా మార్చడం, సాంకేతికతను మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సంబంధిత పోలీసులకు, డయల్ 100, 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఎల్‌డిఎం మట్లాడుతు జిల్లా లో ప్రాధాన్యతా రంగ రుణాలు11,266 కోట్ల లక్యానుకు గాను 13,366 కోట్లు ఇవ్వడం జరిగింది అందులో వ్యవసాయం కి 9146.4 లక్ష్యానికి గాను 11,848 ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం హరీశ్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ రోహిత్, నాబార్డ్ డీడీఎం సునీల్, కన్వీనర్ ఇందిరా అలాగే వివిధ బ్యాంకుల అధికారులు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, డిఆర్డిఏ పిడి, పిడి మెప్మా, జడ్పీ సీఈవో, ఇతర శాఖల అధికారులతో పాల్గొన్నారు.

చరిత్రలో ఏ పార్టీ కులగణన చేయలేదు, ఆ ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుంది

– రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్: బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాలు చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సిలకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాలు చిరకాల ధకులగణన డిమాండ్ కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోదీ ప్రభుత్వం సాహసపేతమైన నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలు ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు . స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది పార్టీ బిసి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేశారు. 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ ఎస్సీ, బీసీ, ఎస్టీ లకు ఇచ్చారు. కేంద్రంలో ఖాలిగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. నేషనల్ బీసీ వెల్ఫేర్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి ఉదయ్ కుమార్ యాదవ్, స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ ఆర్ కృష్ణయ్యని సన్మానిచ్చారు . ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వర రావు . రాష్ట్ర ఇంచార్జి మా అక్క యలగాల నుకాలమ్మ , అల్ ఇండియా సెక్రటరీ జనరల్ అంగీరేకుల అధిసెషు ,రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు లద్దిక్ మల్లేష్ అన్ని జిలాలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఏబీసీ కార్యక్రమాల పై ప్రత్యేక అవగాహన సదస్సు

– నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్

చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ : చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాలపై నగరం లోని ఎన్జీవోలు, జంతు ప్రేమికులు, నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గురువారం చిత్తూరు నగర పాలక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నగరపాలక ఆధ్వర్యంలో జరుగుతున్న ఏబీసీ కార్యక్రమాలను కమిషనర్ వివరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వీధి శునకాలకు ఆహారం అందించే విషయంపై నగర పాలక పరిధి లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలకు ఇది వరకే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఫెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసినట్లు చెప్పారు. గడిచిన ఏడాది కాలంలో నగర పాలక పరిధిలో ఏబీసీ కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వీధి శునకాలకు ఆహారం అందించే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎన్జీవోలు, జంతు ప్రేమికులు అధికారుల దృష్టికి తీసుకోచ్చారు. వీధి శునకాలకు ఫీడింగ్ జోన్లో ఏర్పాటుపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎంహెచ్వో డా.లోకేష్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో చిత్తూరు నగర పాలక పరిధిలో 1,800 శునకాలకు స్టెరైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాలతీ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పలు ఎన్జీవోల ప్రతినిధులు, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్ టాప్‌ల అందజేత

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్ నందు యు పి ఎస్ సి పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్. సి సామాజిక వర్గానికి చెందిన కుమారి వి. లోకేశ్వరి, సదుం మండలం వారికి ఎస్.సి కార్పోరేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం కలక్టరేట్‌లో ఉచితముగా ట్యాబ్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యే ఏకైక సాధనమన్నారు. విద్యార్థులు ఆన్లైన్లో కోచింగ్ తీసుకునే విధంగా వీటిని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఇంచార్జ్ ఈడీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆలయ ఈఓగా బికే వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

– దేవస్థానం సమస్యలపై చైర్మన్, ఈఓ చర్చ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారిగా గురువారం బికే వెంకటేశులు బాధ్యతలు తీసుకున్నారు. వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనంనకు విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు సాద రంగా ఆహ్వానించి వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ గురు దక్షిణామూర్తి సన్నిధానంలో శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా చార్జి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బోర్డు సభ్యులు నాగరాజు, రాఘవయ్య, కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, హేమామాలిని, ఏఈఓ లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, రవి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు క్రైమ్ మేజర్న్యూస్: చిత్తూరు పట్టణంలోని అపోలో కళాశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నాగసౌజన్య విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాల నుండి రక్షణ మరియు చట్టపరమైన అవగాహనపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ సౌజన్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. విద్యార్థినులు ధైర్యంగా ఉండి తమ హక్కులను తెలుసుకుని ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళలపై వేధింపులు, వెంటపడటం, బెదిరింపులు వంటి ఘటనలు ఎదురైతే వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇప్పటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డు ఇతరులతో పంచుకోవద్దని, తెలియని లింకులు లేదా సందేశాలను తెరవకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అలాగే ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ వేధింపులు వంటి నేరాల గురించి వివరించి వాటి నుండి ఎలా రక్షించుకోవాలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండుగడ్డి కొరత... రొంపిచెర్లలో ఎండుగడ్డికి భారీ గిరాకీ

రొంపిచెర్ల, మేజర్న్యూస్: మండలంలో ఎండుగడ్డి కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పశువులకు ఆహారం అందించడానికి రైతులు ఎండుగడ్డి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఎండు గడ్డి అందుబాటులో లేకపోవడంతో రైతులు దూర ప్రాంతాలపై ఆధారపడుతున్నారు. శ్రీకాళహస్తి ప్రాంతం నుండి ట్రాక్టర్లలో ఎండుగడ్డిని తీసుకొచ్చి రొంపిచెర్ల మండలంలో విక్రయిస్తున్నారు. ఒక్క గడ్డి కట్టను రూ.170కు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. పశువుల సంరక్షణ కోసం రైతులు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సి రావడంతో ధర ఎక్కువైనా కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల మండలంలో వర్షాలు తక్కువగా పడటం, పచ్చిక బయళ్లు తగ్గిపోవడం కారణంగా ఎండుగడ్డి నిల్వలు కూడా తగ్గిపోయాయి. దీంతో పశుపోషకులు గడ్డి కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోంది. ట్రాక్టర్లలో తీసుకొచ్చే గడ్డి గ్రామాల్లోకి వచ్చిన వెంటనే రైతులు కొనుగోలు చేయడంతో వేగంగా అమ్ముడవుతోంది. వేసవి కాలం ఇంకా పూర్తిగా ప్రారంభం కాకముందే ఎండుగడ్డికి ఇంత గిరాకీ రావడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో గడ్డి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని పశుపోషకులు భావిస్తున్నారు. పశువుల ఆహారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని గడ్డి నిల్వలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే వేసవి కాలంలో పశువుల సంరక్షణ పెద్ద సవాలుగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ ధరకు ఎండుగడ్డి అందించి పాడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పురమిత్ర ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ ఎన్. మౌర్య

తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్ : ప్రజా పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పురమిత్ర యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను అధికారులతో కలసి గురువారం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిర్యాదులు అందిన వెంటనే ఆయా వార్డు అధికారులు పిర్యాదుదారుడితో కలసి పరిశీలించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. పరిష్కారం కాని వాటిని ఉన్నతధికారుల దృష్టికి తీసుకువస్తే సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్త కుప్పలు తొలగించాలని, కాలువల్లో చెత్త తియ్యాలని, డ్రైనేజి కాలువలు వేయాలని, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారని వాటిని పరిశీలించామని, ప్రణాళికలు సిద్దిపేట చేసి పరిష్కరిస్తామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, డి.ఈ.లు లలిత, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

కల్వర్టులో పడి వ్యక్తి మృతి

చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: చిత్తూరు లోని స్థానిక కట్టమంచి మార్కెట్ యార్డ్ సమీపంలో కల్వర్టులో పడి వ్యక్తి మృతి చెందినట్లు రెండవ పట్టణ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించగా మృతుని దుస్తులలో లభించిన ఆధార్ కార్డు ఆధారంగా మృతి చెందిన వ్యక్తి దొడ్డిపల్లి సీసీఎస్ కాలనీకి చెందిన హమీద్ 45 సంగా గుర్తించామని,.మృతునికి తల్లి తండ్రి చనిపోవడంతో మృతుడు హమీద్ సమీప బంధువులకు సమాచారం అందించడం జరిగిందని సీఐ నెట్టికంటయ్య మీడియాకు తెలియజేశారు.

దుమ్ము భూతం భయపెడుతోంది... కరుణించని గుత్తేదారులు

– దగ్గర పడుతున్న తూర్పుకనుపూరు పోలేరమ్మ జాతర

అధికారులు సమీక్షిస్తారు...గుత్తేదారులు ఊ..కొడతారు కార్యరూపం దాల్చక పోవడంతో మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. డివిజన్ పరిధిలోని తూర్పుకనుపూరు గ్రామంలో పోలేరమ్మ జాతర దగ్గర పడుతున్నా సమీక్షలో అదికారులకు ఊ కొట్టిన గుత్తేదారులు పనులు చేపట్టక పోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. జాతీయ రహదారుల నిర్మాణంలో ఉన్న గుత్తేదారు సంస్థలు "మేఘ ఎఎంఆర్"కు తోడు క్రిస్ సిటీ నిర్మాణ సంస్థ బివి ఎస్ఆర్‌లకు మండల ప్రధాన రహదారి కనీస మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఈనెల 10వ తేది నుంచి నాలుగు రోజులపాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించేందుకు దేవాదాయశాఖ, ధర్మకర్తల మండలి శర వేగంగా ఏర్పాట్లు చేస్తున్నా రహదారి సమస్య భయపెడుతోంది. మరమ్మతులకు గురైన రహదారిపై అమ్మవారి వర్ధ నానికి వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదాలు ఎదురౌతాయోనని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో మరణాలు, క్షతగాత్రులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. దీంతో జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే వాహన రాకపోకలతో మరిఎట్టా ఉంటుందోనని చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది ముందు వారం జాతర నిర్వహించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ జాతరకు లక్షల్యల్లో భక్తులు జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తారు. జాతర గ్రామానికి ఉన్న రహదారులు కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా సాగుతున్న రెండు జాతీయ రహదారుల నిర్మాణం కారణంగా దారుణంగా దెబ్బతిన్నాయి. రెండు సంవత్సరాలు పనులు సాగుతుండడంతో మండల ప్రధాన రహదారిపై ప్రభుత్వం కనీస మరమ్మతులు కూడ చేయక పోవడం విశేషం. జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తైన తర్వాత పూర్తి స్తాయి పనులు చేస్తారని అధికారులు పేర్కొంటున్నారు. అయితే అప్పటి వరకు కనీస మరమ్మతులు కూడ చేయించకుండా వాహనదారులకు నరకం చూపిస్తున్నారు. అడుగడుగుకో గుంట ప్రమాదకరంగా ఉన్నా మరమ్మతులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గుంటలకు తోడు వాహన రాకపోకలతో లేస్తున్న దుమ్ము రహదారి పక్క గ్రామాలతోపాటు ద్విచక్ర వాహనదారులను హడలిస్తోంది. ప్రయాణ సమయంలో చేరాల్సిన చోటుకి శుభ్రంగా వెళదామన్న ఆశ లేకుండా పోయిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతర సమయంలో పెద్ద సంఖ్యలో వాహనాల్లో అమ్మవారి దర్శనానికి వస్తుంటారు. దీంతో కనీస మరమ్మతులు అయినా చేసి గుంటలు పూడ్చి నీళ్లు చల్లే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణపట్నం పోర్టు రహదారులు చేస్తున్న గుత్తేదారు(మేఘ, ఎఎంఆర్)లకు తోడు క్రిస్ సిటీ నిర్మాణ పనులు చేస్తున్న (బివిఎస్ఆర్) సంస్థలు సమన్వయంతో రహదారి మరమ్మతులు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఇప్పటికి జాతర సమీక్ష సమీక్ష సమావేశాలు రెండుసార్లు నిర్వహించినా ఇప్పటి వరకు గుత్తేదారుల్లో చలనం లేదని తెల్సింది. మరో నాలుగు రోజుల్లో జాతర చాటింపు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. దీనికితోడు జాతరకు ముందు నుంచే భక్తులు అమ్మవారిని రద్దీలేని సమయంలో దర్శించు కోవాడానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఇకనైనా జాతర గ్రామానికి వెళ్లే ప్రదాన రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– గూడూరు మేజర్న్యూస్

8 నుంచి క్రికెట్ ఎంపిక పోటీలు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ అండర్ 23, సీనియర్ బాలురు క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి కార్యదర్శి మందపాటి సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ లో రాణించాలనే పట్టుదల ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇది గొప్ప అవకాశం అని తెలిపారు. ఎంపిక పోటీలు మంగళం రోడ్ లోనికజీరియా టైల్స్ ఎదురుగా ఉన్న సీవీ క్రికెట్ నెట్స్ లో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి అండర్ 23 బాలురు, మధ్యాహ్నం మూడు నుంచి సీనియర్ బాలుర క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు సెప్టెంబర్ 2023 లోపు జన్మించిన వారు మాత్రమే అర్హులని, క్రీడాకారులు తెల్లని దుస్తులు సొంత క్రీడా సామాగ్రితో పాటు ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రము వెంట తీసుకురావాలన్నారు. ఎంపిక పోటీలు ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడాకారులకు మాత్రమేనని తెలియజేశారు. మరిన్ని వివరాలకు అసోసియేషన్ కార్యదర్శి సతీష్ యాదవ్ 8886185559, కోచ్ సునీల్ కుమార్ 9000214966, చిన్న బాబు 7981880381 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఏపీ జేపసి జిల్లా వైస్ చైర్మన్‌గా భీమినేని మునికృష్ణ నాయుడు

తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్: సోమవారం స్థానిక ఏపీ ఎన్జీవో హోం నందు జరిగిన ఏపీజేఏసీ తిరుపతి జిల్లా శాఖ ఎన్నికలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు)పక్షాన తిరుపతి

జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి భీమినేని మునికృష్ణమ నాయుడు ఏపీ జెఎసి తిరుపతి జిల్లా శాఖ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎస్టియు రాష్ట్ర మహిళా కన్వీనర్ అయిన రేణుకాదేవి ఏపీ జెఎసి తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.ఈ సందర్భంగా మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో భాగస్వామ్య సంఘాల సమన్వయంతో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు రాజీ లేని పోరాటం చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ కి, తిరుపతి జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు సురేష్ బాబుకి, ఎస్ టి యు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ,ఉపాధ్యాయులు, ఎస్టియు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ లీడర్ టు క్యాడర్ పోస్టర్ ఆవిష్కరణ

యర్రావారిపాలెం, మేజర్ న్యూస్: యర్రావారి పాలెంలో టీడీపీ నాయ కులు లీడర్ టు క్యాడర్ పోస్టర్లు లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లా డుతూ టీడీపీ బలోపేతా నికి సాంకేతిక వేదికలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మై టీడీపీ యాప్ ను ప్రతి కార్యకర్త తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పోస్టర్‌లో పొందు పరిచిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే యాప్ సులభంగా ఇన్‌స్టాల్ అవుతుందని తెలిపారు. కార్యకర్తలు గ్రామస్థాయిలో నిర్వహించే ప్రతి కార్యక్రమం, సేవా కార్యక్రమాలు, పార్టీ సమా వేశాలు తదితర వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా అవి నేరుగా పార్టీ ఉన్నత నాయకత్వానికి చేరుతాయని వివరించారు. ఈ విధానం ద్వారా క్యాడర్ నుంచి లీడర్ వరకు సమన్వయం మెరుగుపడుతుందని, పార్టీ వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంట్ కార్యదర్శి మధు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభ నాగరాజ, వెంకట శివ రామిరెడ్డి, టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్న పరెడ్డి, టీడీపీ నాయకులు బొమ్మల జగదీష్, విజయ్ కుమార్ నాయక్, హేమరత్నం, ప్రసాద్ నాయుడు, విజయ్ కుమార్ రెడ్డి, గోపి, శ్రీనాథ్, బాలకృష్ణ నాయుడు, చంద్రబాబు బాబు నాయుడు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట నియోజక వర్గం పరిశీలకుడిగా శ్రీకాంత్ రెడ్డి..

సూళ్లూరుపేట ' మేజర్, న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజిక వర్గం పార్టీ పరిశీలకుడుగా రాష్ట్ర కార్యదర్శి బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేశారు. ఇందులో భాగంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం ' కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నియోజక వర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు పర్వేక్షణ వంటి బాధ్యతలను ఈ రోజు నుంచే నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తమపై అధ్యక్షుడు నాపై ఉన్న విశ్వాసం ఉంచి నాకు ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

భగవద్గీత పేరుతో పెద్ద అవినీతి.. టిటిడి చరిత్రలోనే అతిపెద్ద స్కాం

– జనసేన తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్

తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ : గత జగన్ పాలనలో తిరుమల లో భగవద్గీత పుస్తకాల ముద్రణ పేరుతో అతిపెద్ద అవినీతి జరిగిందని, టీటీడీ చరిత్రలోనే అతిపెద్ద స్కాం అని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మండిపడ్డారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..700

శ్లోకాలతో భగవద్గీత ఉంటుందని,50 గ్రాములు బరువు కూడా లేని 15 పేజీల పుస్తకాన్ని వైసిపి హయాంలో ముద్రించారు. అందులో భగవద్గీత సారాంశం ఉందా? లేకపోతే అప్పటి చైర్మన్ కరుణాకర్ రెడ్డి,ఈవో ధర్మారెడ్డిలు రాసిన భగవద్గీత ఉందా అని ప్రశ్నించారు. భగవద్గీత ముద్రించిన వారి పేర్లు ఆ పుస్తకంలో వేసుకోవడం టిటిడి చరిత్రలో ఎప్పుడు లేదని,ఈ ఇద్దరు కవులకు నిజంగా సన్మానం చేయాలని ఎద్దేవా చేశారు. తప్పు చేసినా చేయకపోయినా కోర్టులో భగవద్గీతపై ప్రమాణం చేయిస్తారు. అలాంటి భగవద్గీత పుస్తకముద్రం లోనే కల్తీ చేశారని దుయ్యబట్టారు.భగవద్గీత పుస్తక ముద్రణ పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్నారని చీత్కరించారు. దేవుడికి ఇంత అన్యాయం చేసినా ఎందుకు క్షమాపణలు చెప్పలేద న్నారు. భగవద్గీత బాగోతాన్ని బయటపెట్టినందుకు ప్రస్తుత టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును టార్గెట్ చేసి అవాకులు చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ సీఎం జగన్, కరుణాకర్ రెడ్డి,ధర్మారెడ్డి లకు ఏమాత్రం శ్రీవారిపై భక్తీ, గౌరవం ఉంటే తక్షణం కోట్లాదిమంది భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

తడ, మేజర్ న్యూస్: తడ మండలం అండగుండాల గ్రామ టిడిపి నాయకులు పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య సలహా శిబిరం గురువారం అండగుండాల గ్రామ సచివాలయం వద్ద నిర్వహించారు వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి నారాయణ హాస్పిటల్ నందం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించేందుకు హాస్పిటల్ వారి వాహనంలో తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. వైద్య శిబిరానికి ప్రత్యేక స్పందన లభించింది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు కోటీశ్వర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి : ఎస్సై అజయ్ కుమార్

సూళ్లూరుపేట, మేజర్న్యూస్: సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో రోడ్డుకి ఇరు వైపులా అనుమతులు లేకుండా వాహనాలను పార్క్ చేయడం వలన వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నిభందనలు ఉల్లంగించి రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ పెడితే పోలీసులు లాక్ విధిస్తామని సూళ్లూరుపేట ఎస్సై అజయ్ కుమార్, హెచ్చరించారు. ఈ సమస్యలను ప్రజలందరూ ట్రాఫ్రిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను అనుమతించిన ప్రదేశాలలో మాత్రమే నిలుపు కోవాలన్నారు. ట్రాఫిక్ వలన, ప్రజల భద్రత దృష్ట్యా ఈలాంటి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరణ

కుప్పం, మేజర్న్యూస్: మండల పరిధిలోని బ్రహ్మదేవచేనులో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెఎస్ఎస్ సమావేశంలో, టాటా డిజిటల్ సర్వే సంజీవిని గురించి గ్రామస్తులుకు వివరించడం జరిగిందని రాజగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు డోర్ టు డోర్ వెళ్లి వివరించాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలను విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించబడిం దన్నారు. మహిళా సాధికారత మరియు గ్రామ స్థాయి అభివృద్ధికి కెఎస్ఎస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని, అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం,

మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, స్టేట్ డైరెక్టర్ శరవణ, మొదిలయర్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, జనరల్ సెక్రెటరీ దనశేఖర్, క్లస్టర్ ఇంచార్జి హైదర్ వల్లీ, యూనిట్ ఇంచార్జి శివ కుమార్, పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ కుమార్, మండల యూత్ ప్రెసిడెంట్ కనకరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లోకేష్, మైనార్టీ మునీఫ్, ఐ– టీడీపీ గుణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్సీ ఫలితాల్లో రిమ్స్ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : బైరాగిపట్టేడలోని కొండారెడ్డి రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు ఎస్వీ యూ ప్రకటించిన ఎంఎస్సీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ డా.జె.ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఎం.దివ్య సాయి 8.31 జి.పి.ఏ, సాధించి టాపర్గా నిలిచింది. అలాగే ఓ.దాక్షాయని 7.96, బి.మైత్రి యాదవ్ 7:55 జి.పి.ఏతో అత్యధిక మార్కులు సాధించారు. వీరిని కళాశాల చైర్మెన్ వై.కొండారెడ్డి, సెక్రటరీ వై ఆనంద్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వై విజయ రెడ్డి, విభాగాధిపతిలు డాక్టర్ పి నిరంజన్ రెడ్డి మధుర అధ్యాపకులు అభినందించారు.

సత్యవేడు నియోజక వర్గం పరిశీలకుడిగా దబ్బల శ్రీమంత్ రెడ్డి

సూళ్లూరుపేట మేజర్, న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఆదేశాల మేరకు సత్యవేడు నియోజిక వర్గం పార్టీ పరిశీలకుడుగా సూళ్లూరుపేట పురపాలక సంఘం ఛైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేశారు. ఇందులో భాగంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం ' కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నియోజక వర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు పర్వేక్షణ వంటి బాధ్యతలను ఈ రోజు నుంచే నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై అధ్యక్షుడు నాపై ఉన్న విశ్వాసం ఉంచి నాకు ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని శ్రీమంత్ రెడ్డి, తెలిపారు.

తిరుపతి గంగమాంబ హుండీ ఆదాయం లెక్కింపు

– రూ. 36 లక్షల ఆదాయం రాబడి : చైర్మన్ బీఎంకె రవిచంద్రబాబు

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపును బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి భక్తాదులు హుండీలో సమర్పించిన కనుల ద్వారా నగదు 35,96,260 రూపాయలు,బంగారు 110 గ్రాములు, వెండి 721 గ్రాములు ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ చైర్మన్ బీఎంకె రవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో అమ్మవారి జాతర జరుగుతున్న సందర్భంగా హుండీ లెక్కింపు చేపట్టడం జరిగిందన్నారు. గత 9 నెలలుగా అమ్మవారి భక్తాదులు పెద్ద మొత్తంలో కానుకలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన బియ్యపు పవిత్ర రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనం నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు, బియ్యపు ఆకర్ష్ రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి. పకల కృష్ణయ్య. ప్రభాకర్. పటాన్ ఫరీద్. ముని. శ్రీవారి సురేష్. యశ్వంత్ రెడ్డి ఫజల్ జూమ్లేష అస్లాం. నరేంద్ర. రాజేంద్ర. చెంచయ్య నాయుడు. వెంకటేశ్వర నాయుడు. షర్మిల. ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పాఠశాలలో పరిశుభ్రత పక్షోత్సవాలు

గూడూరు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ పాఠశాలల్లో పరిశభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి తెలిపారు. గురువారం ఉదయం కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాజెక్టు పరిధిలోని చిల్లకూరు సెక్టార్ లోని గొల్లపాళెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను సమావేశపరిచి పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ శుభ్రత మన బాధ్యత – ఆరోగ్యం మన హక్కు. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటిని మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వంట చేసే ముందు కూరగాయలు, ఆకుకూరలు, శుభ్రం చేసుకోవాలి, నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు, తినకూడదు, అలాగే పిల్లల పట్ల శ్రద్ధ వహించి శుభ్రమైన వాతావరణంలో పెరిగేలా కృషి చేయాలని వివారించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిఓ శాదాంబ, సూపర్‌వైజర్ రేణుక, అంగన్వాడీ కార్యకర్త ఇందిరావతి, ఎఎన్ఎం సలీమా, ఆశ కార్యకర్త కామాక్షి, సహాయకురాలు ఎస్‌కె వహిద తదితరులు పాల్గొన్నారు.

భౌగోళిక అధ్యయనాలకు చంద్రాయుడు కృషి

–భూగోల్ శాస్త్ర భూషణ్ అవార్డుపై ఎస్వీయూ అధికారులు అభినందనలు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ఎస్వీయూలోని భౌగోళిక విభాగం ఆచార్యులు ఎన్.చంద్రాయుడు భౌగోళిక అధ్యయనాల అభివృద్ధికృషి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని విసి ఆచార్య టాటా నరసింగరావు పేర్కొన్నారు. ఆయన విశ్వవిద్యాలయంలో కళాశాల అభివృద్ధి మండలి డీన్ గా వ్యవహరిస్తూ భౌగోళిక బోధన, పరిశోధన, విద్యా ప్రచురణలకు ఆయన చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా "దక్కన్ జియోగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకమైన "భూగోల్ శాస్త్ర భూషణ్ అవార్డు–2026"ను ప్రదానం చేసింది. ఈ మేరకు భౌగోళిక విభాగంలో జరిగిన 20వ అంతర్జాతీయ సదస్సులో ఈ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు గురువారం ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న చంద్రాయుడిను వైస్–ఛాన్సలర్ ఆచార్య టాటా నరసింగరావు అభినందించారు. నైపుణ్యం, నాయకత్వాన్ని ప్రదర్శించిన విశిష్ట భౌగోళిక శాస్త్రవేత్తలకు అందించే అత్యున్నత అవార్డు దక్కడం ఆచార్య చంద్రాయుడు అంకితభావం, పండిత ప్రతిభ విశ్వవిద్యాలయానికి గొప్ప గౌరవం తెస్తుందని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య సిహెచ్. అప్పారావు ప్రొఫెసర్ ఎన్.చంద్రాయుడిని అభినందించారు. పరిశోధన ప్రచురణల ద్వారా భౌగోళిక శాస్త్రాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషిని ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు, చంద్రాయుడు సాధించిన ఈ గొప్ప విజయాన్ని అభినందించారు. ఆయన సాధించిన ఈ విజయం విద్యార్థులలకు, యువ పరిశోధకులు ప్రేరణనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన

చిత్తూరు పార్లమెంట్ అధికారప్రతినిధి ముని భాస్కర్ రాజు

విజయపురం మేజర్‌న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొంకల్ల నారాయణను చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి ముని భాస్కర్ రాజు గురువారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువా లు సత్కరించారు. నగిరి కనకమ్మ సత్రం బస్సు విజయపురం మీదుగా అంతరాయం లేకుండా నడపాలని కోరారు. అనంతరం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన క్లస్టర్ ఇన్చార్జి శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

రైల్వే కోడూరు నియోజకవర్గ పరిశీలకుడిగా సామకోటి సహదేవరెడ్డి నియామకం

చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడిగా సామకోటి సహదేవరెడ్డి నియమితులయ్యారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించి నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా సామకోటి సహదేవరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి, చంద్రగిరి ఇంచార్జ్ మోహిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సహకారం, మార్గదర్శకత్వం తో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరింపజేసి కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజలకు చేరువ కావడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతోనే పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. ఈ నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సహదేవరెడ్డి కి అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుగా సాగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య కోరారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాల కావడంతో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాఠశాలను సుందరంగా ఏర్పాటు చేయడం, అదేవిధంగా క్రీడా పరికరాలు గ్రౌండ్ కు సంబంధించిన డిజిటల్ బోర్డులతో పాఠ్యాంశ బోధన జరుగుతుందన్నారు. విశ్రాంతి విద్యాశాఖ అధికారి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని మంచి ప్రతిభా పాటవాలు అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ లేని పురస్కరించుకుని రూ.10,000లు విలువ చేసి బహుమతిని ప్రదానం చేశారు. సాంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాతగుంట ప్రధానోపాధ్యాయులు చంద్రమణి, విశ్రాంతి ఉపాధ్యాయులు చెంగల్రాయిరెడ్డి, లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకటరమణునికి తిరుప్పావడి సేవ

పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని కోనేటి వద్ద వలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావడి సేవ నిర్వహించారు.

మున్సిపాలిటీకి బహిరంగ వేలం ద్వారా రూ.25 లక్షల ఆదాయం

పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, ప్రైవేట్ బస్సు స్టాండ్ వద్ద గల పబ్లిక్ యూరినల్స్, షాపు రూమ్, ఖాళీ స్థలాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం ద్వారా మున్సిపాలిటీకి 25,53,700 ఆదాయం వచ్చినట్లు సిబ్బంది తెలిపారు.

వికలాంగుల సాధికారతపై అవగాహన

కుప్పం, మేజర్‌న్యూస్ : కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (ఆటానమస్)లోని ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో " అడాప్ట్ బిలిటి అండ్ యాక్సెస్ బిలిటి ఫర్ పర్సన్స్ విత్ డిసబిలి టీస్ "అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని (మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, ఎంపవర్ మెంట్) వికలాంగుల సాధికారత విభాగం (డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసబిలిటీస్) లో కమిషనర్‌గా పనిచేస్తున్న ఎస్. గోవిందరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు, సమాజం కలిసి వికలాంగులకు అనుకూలమైన వాతావరణం, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్‌బాబు మాట్లాడుతూ వికలాంగులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన (ఆర్,డి), ఆవిష్కరణలు వికలాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు జగన్నాథన్ వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. బాస్కరన్, పీఆర్ఓ ప్రవీణ్ కుమార్, స్పందన్ ఎన్‌జీఓలు, సామాజిక కార్యకర్తలు, వివిధ విభాగాల హెచ్ఓ డీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యల పరిష్కా రానికి అందరూ సమర్థవంతంగా అధికారులం దరూ పనిచేయాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో తాగునీటి నిర్వహణ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు, తాగునీటి నాణ్యతా పరీక్షలకు సంబంధించి రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి అని, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా గృహ నిర్మాణాలకు సంబంధించి వేతన చెల్లింపులు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అంతర్జాలం ద్వారా వాట్సప్ ద్వారా అందజేస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకునేందుకు గ్రామస్తులకు అవగాహన కలగ చేసేందుకు ప్రతి శుక్రవారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని తెలిపారు. ఇంటి పన్నుల వసూల్లో 25 గ్రామపంచాయతీలకు గాను 16 గ్రామపంచాయతీలలో 100శాతం పూర్తి చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హేమలత,పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసెంట్లు, ఎం సి ఓ సుధాకర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ

జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

మహిళా దినోత్సవ ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా నియోజకవర్గ

స్థాయిలలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యశీలో వివిధ శాఖల సమన్వయంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే ప్రాంగణంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. దీనికిసంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలందిస్తున్న మహిళలు, వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలు అందించాలన్నారు. వివిధ రంగాల్లో సత్తాచాటుతున్న మహిళలను సన్మానించాలన్నారు. మహిళల రక్షణకు ఉద్దేశించిన శక్తియాప్ వంటి వాటిపై మహిళలకు అవగాహన కలిగించాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ ఎ పిడి ప్రభావతి, మెప్మా పిడి ఎఫ్రైన్, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, ఐసిడిసి పిడి వసంత బాయ్, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిన్.కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలు ప్రశంసనీయం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 15 నుండి 23 వతేదీ వరకు శ్రీకాళహస్తీశ్వర స్వామిదేవ స్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆశేషంగా తరలివచ్చిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. దేవస్థానం పరిపాలన భవనంలో చైర్మన్ కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. గత 31 సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు సేవలందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే అన్ని ఉత్సవాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రోవర్ జిల్లా కార్యాలయ కమిషనర్ టి.రమేష్ బాబు, స్కౌట్ మాస్టర్లు ఎస్.కె. అజారుద్దీన్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గైడ్ కెప్టెన్ జ్యోతి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు పుస్తకాలు అందజేత

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్యకు కవి ప్రముఖ రచయిత పేరూరు బాలసుబ్ర

మణ్యం పలువురు ప్రముఖుల పుస్తకాలను అందజేశారు. ఈ మేరకు గురువారం కమిషనర్ మూడవ వార్డు కొరమేనుగుంట లో పర్యటించి డ్రైనేజీ నీటి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రముఖ రచయిత బాలసుబ్రమణ్యం కమిషనర్‌ను కలసి శంకరంబాడి సుందరాచారి విగ్రహం తిరిగి లక్ష్మీపురం సర్కిల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమిత్ర రైల్వే స్థలాలు ఖాళీ చేయాలని నోటీసులు అందజేత

పుత్తూరు, మేజర్‌న్యూస్:

పుత్తూరు రైల్వే స్టేషన్ విస్తరణ చేయనున్నందు వల్ల రైల్వే స్థలంలో వున్న 10 మందికి రైల్వే స్టేషన్ అధికారులు నోటీసులు అందజేశారు. రైల్వే స్టేషన్ ఎస్ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ గేట్ పుత్తూరు లోని దర్గా నుంచి వంపు తిరిగిన రైల్వేలైన్‌ను నేరుగా సరి చేయడానికియార్డ్ మోడలింగ్ పేరుతో ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ చేపట్టామన్నారు. తమిళ పాఠశాల కూడలి నుంచి ఉత్తరం వైపు వెళ్లే మేదర వీధిలోని సినిమా థియేటర్ వరకు ఆక్రమణలు తొలగించడం జరుగుతుందన్నారు. దీంతో మేదర వీధి పడమర వైపు వున్న ఇళ్ళు, 80 శాతం వీధి, పడమర వైపువున్న మాంసం దుకాణాలు తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ తొలగింపు కొనసాగించడంలో భాగంగా వెంకటేశ్వర ఆసుపత్రి వైపు వెళుతున్న అండర్ బ్రిడ్జి వరకు వున్న తాత్కాలిక రోడ్డును కూడా మూసివేస్తామన్నారు. అందువల్ల ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలిగించుకోవాలని తెలిపారు. లేకపోతేమరో 20 రోజుల్లో తామే ఎక్సకవేటర్‌తో తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడబ్లూఐ అధికారి బాలాజీ, ఆర్‌పీఫ్ ఏఎస్ఐ కార్తికేయ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక మాక్ డ్రిల్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: మార్చి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతి జిల్లాపరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతా ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయం స్పందన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్,అక్టోపస్, జిల్లా పరిపాలన పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక మాక్ డ్రిల్‌లో పాల్గొన్న సిబ్బంది, అధికారులకు అభినందనలు తెలుపుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

పలమనేరు, మేజర్‌న్యూస్: పలమనేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్తూరు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డిఆర్ఎస్‌సి) చైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుషార్ డూడి, రవాణా శాఖ ఎన్‌హెచ్ ఎఐ అధికారులతో కలిసి పలమనేరు వద్ద పల్లరుచులు హోటల్ ఎదురుగా ఎన్

హెచ్-69 రహదారిపై జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రధాన అంశాలు:బెంగళూరు కేఆర్ పురం నుండి వస్తున్న కే ఏ 02 ఎం ఎన్ 7132 నంబర్ గల కారు, ఏపీ 07టీజె2121 నంబర్ గల లారీ వెనుక భాగాన్ని ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమయంలో కారు వేగం సుమారు 130 కిలోమీటర్లు ప్రతిగంటగా నమోదైనట్లు గుర్తించారు.ప్రమాద ప్రదేశంలో తక్షణ భద్రతా చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ ఏఐ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రమాద ప్రాంతానికి 500 మీటర్ల ముందుగానే కనీసం 5 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని సరుకు వాహనాల వెనుక భాగంలో రియర్ అండర్ రన్ ప్రొటెక్షన్ డివైస్ (ఆర్‌యుపిడి)/భద్రతా గ్రిల్లులుతప్పనిసరిగా అమర్చేలా రవాణా శాఖకు ఆదేశాలు జారీ చేశారు. టోల్ గేట్ల ద్వారా వెళ్లే వాహనాల వివరాలను ఉపయోగించి వాహన యజమానులకు భద్రతా గ్రిల్లులు అమర్చాలని సందేశాలు పంపించాలని సూచించారు. పోలీస్, రవాణా శాఖ ఎన్‌హెచ్ ఎఐ అధికారులు సమన్వయంతో పని చేసి ఈ చర్యలను అత్యవసరంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఏ మధుసూదన్‌రావు, డి.ఎస్.పి డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎస్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

నూతన వధువును ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

రొంపిచెర్ల, మేజర్ న్యూస్:

నూతన వధువు డి.లావణ్య ను మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. రొంపిచెర్ల మండలంలోని చెంచమరెడ్డి గారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుసిరెడ్డిగారిపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన డి. మనోహర్ స్వగృహానికి ఆయన వెళ్లి, మనోహర్, మాధవి దంపతుల కుమార్తె డి. లావణ్యను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధువు డి. లావణ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లా పాపలతో, సుఖ సంతోషాలతో జీవించాలని పెద్దిరెడ్డి ఆశీస్సులు అందించారు. కుటుంబ సభ్యులతో కాసేపు ఆప్యాయంగా మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలను పేరు పేరున పిలిచి పలకరించారు. వారి క్షేమం అడిగి తెలుసుకుని, గ్రామంలోని సమస్యలపై చర్చించారు. మాజీ మంత్రి గ్రామానికి రావడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్సార్సీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, రాజేంద్ర, సిబ్బాల రవీంద్ర, రామనారాయణ రెడ్డి, సంఘం రమణ, శ్రీనాథ రెడ్డి, ప్రేమానందం, అమరనాథ రెడ్డి, మహబూబ్ బాషా, కోటా వెంకట రమణ, ఓబులేష్, బావాజీ సాహెబ్, ప్రశాంత్ రెడ్డి, పూరి తదితర్లు పాల్గొన్నారు.

కమ్మపల్లి పీహెచ్ సి లో

అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు

రామచంద్రపురం, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అంగన్వాడి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రాజెక్టు పరిధిలోని రామచంద్రాపురం సెక్టార్ కు చెందిన 26 మంది అంగన్వాడీ కార్యకర్తలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ జావిద్ తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లడ్ ప్రెషర్ మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. మహిళలకు తమ ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం స్వచ్ఛత పక్వాడ.... అంగన్వాడీ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో స్వచ్ఛ్ ఆంధ్ర....స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మనీలా, వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, రమేష్ బాబు, జగన్నాథం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు స్థల పరిశీలన

ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్.

కుప్పం,మేజర్ న్యూస్: కుప్పంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ గురువారం స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కుప్పం మండల పరిధిలోని గుడ్లనాయనపల్లి,చందం పంచాయతీలలో స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో నూతన పరిశ్రమల స్థలం పరిశీలన చేయడం జరుగుతుంది అన్నారు. త్వరలో మరెన్నో పరిశ్రమలు కుప్పంకు రావడానికి క్యూ కడుతున్నాయని ఆయన అన్నారు.

విద్యతోనే పేదరికం దూరం.. ఉన్నత ఖరాలు అధిరోహించాలి

- యల్లంపాటి కోటేశ్వర బాబు

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్: చదువు ఒక్కటే పేదరికం అనే చీకటిని చీల్చుతూ వెలుగులు నింపే ఆయుధం. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రుల కలలు సాకారమవుతాయి" అని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు పిలుపునిచ్చారు. గత తొమ్మిదేళ్లుగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్న ఆయన, గురువారం శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 246 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. "విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి. కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడమే మీరు నాకు ఇచ్చే అసలైన బహుమతి." అని ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు విద్యార్థులకు ఉద్బోధించారు.

తొమ్మిదేళ్లుగా నిరంతర సేవాయజ్ఞం: పరీక్షల సమయంలో పేద విద్యార్థులకు భరోసానివ్వాలనే లక్ష్యంతో కోటేశ్వరబాబు ఈ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నారు. కేవలం శ్రీకాళహస్తికే పరిమితం కాకుండా తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలతో పాటు సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో కూడా వందలాది మంది విద్యార్థులకు ఆయన అండగా నిలుస్తున్నారు.

విద్యార్థులకు అండగా: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు, అక్కుర్తి, ముచ్చువోలు, వాంపల్లి, వెలంపాడు, ఓబులాయిపల్లి, రాచగున్నేరి, తొండమనాడు, ఎగువ వీధి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా, విలువల గల మనుషులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒక జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సామాజిక స్పృహతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కోటేశ్వరబాబు చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

యర్రావారిపాలెం, మేజర్ న్యూస్: విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని యర్రావారి పాలెం ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత భద్రతా చైతన్యం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం వంటి అంశాలను గురించి వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత, అపరిచితులపై విశ్వాసం పెట్టకూడదని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు. అలాగే స్వీయరక్షణ పై అవగాహన కల్పిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించే విధానాన్ని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా బయటపడాలి, సహాయం కోసం ఎలా అరవాలి, చుట్టుపక్కల వారిని ఎలా అప్రమత్తం చేయాలి వంటి విషయాలను వివరించారు. ఏదైనా వేధింపులు, అనుమానాస్పద ఘటనలు లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనపుడు ముందుగా ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. అత్యవసర సేవల నంబర్ 112 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, తమ భద్రతపై బాధ్యతతో వ్యవహరించేలా చైతన్యం కల్పించారు. పోలీసులు మహిళల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉన్నామని ఎస్ఐ లోకేష్ తెలిపారు.

రామచంద్రాపురం మండలంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పర్యటన

రామచంద్రపురం, మేజర్ న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గురువారం మండలంలో పర్యటించారు. ముందుగా నెత్తకుప్పంకు చేరుకుని మండల వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబుల కుమార్తె రేపల్లె దివ్య వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి భాను కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, మండల స్టూడెంట్ విభాగం యశ్వంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు హిమాల్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి అశోక్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు సెందిల్ కుమార్, నెత్తకుప్పం పంచాయతీ అధ్యక్షులు శశికాంత్‌లతో కలసి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శశికాంత్ తండ్రి రూపసుందర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని ఆ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన నెత్తకుప్పం పంచాయతీ పార్టీ నాయకులు మధు సూదన్‌రావు ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తవేపకుప్పం గ్రామానికి వెళ్లి నూతన దంపతులకు హర్షిత్‌రెడ్డి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వున్నారు.

పలమనేరు లో టపాసులు గోడౌన్లను తనిఖీ చేసిన రెవెన్యూ, అగ్నిమాపక అధికారులు

పలమనేరు మేజర్ న్యూస్ : పలమనేరు పరిధి లోగల టపాసులు గోడౌన్లను గురువారం మధ్యాహ్నం సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల కాకినాడ సమీపం వేటల పాలెం టపాసులు గోడౌన్లు జరిగిన ప్రమాదం, దాదాపు 30 మంది కార్మికుల మృతి పర్యవసానంగా, ముందస్తుగా ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పలమనేరు సమీపం గడ్డూరు మరియు కొంగోళ్లపల్లి వద్ద గల టపాసుల గోడౌన్లను పలమనేరు ఆర్డిఓ భవాని, పలమనేరు తాసిల్దార్ ఇన్బ నాథన్, పలమనేరు అగ్నిమాపక స్టేషన్ అధికారి ఎం నరేష్ మరియు అగ్నిమాపక సిబ్బంది తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు టపాసులు కూడా యజమానులకు ఎటువంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

రాజ రాజేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

గూడూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయం 11వ వార్షికోత్సవం వైభవంగా నిర్వమించారు. గురువారం ఉదయం వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి, వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి, గురు దక్షిణా మూర్తిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజరాజేశ్వరి అమ్మవారు వెండిచీరలో భక్తులకు దర్శనమిచ్చారు. కలశారాధన, గణపతి పూజ, అమ్మవారి ఖడ్గమాల పూజ వంటి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా ఏలూరు వరదా రెడ్డి, విమలమ్మ, బట్టిరెడ్డి ఇంద్రసేనా మంజునాథరెడ్డి, మాధురి, దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, ఉషారాణి, కొండూరు కోదండరామయ్య, శశికళ, నక్కా సుబ్రమణ్యం, ఇందుమాధవి వ్యవహరించారు.

శ్రీ చైతన్య విద్యార్థికి నేషనల్ వైడ్ పదవ స్థానం

శ్రీ కాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం జయరాం రావు వీధి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, రామకృష్ణ మిషన్ వారు నేషనల్ వైట్ ఎడ్యుకేషన్, యోగా, వెల్నెస్ అనే అంశాల మీద నేషనల్ వైడ్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించగా అందులో శ్రీచైతన్య విద్యార్థిని మన్విత ప్రియా పదవ స్థానం కైవసం చేసుకుంది. ట్రస్ట్ వారిచే మన్విత ప్రియకు సర్టిఫికెట్ షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ , ప్రిన్సిపల్ సుకన్య ,వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్,టెస్ట్ ఇంచార్జ్ చెంగయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆర్యన్ ట్రస్ట్ చేయూత

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని జంగాలగుంట దళిత వాడలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు గురువారం ఆర్యన్ గౌతం ట్రస్ట్ ద్వారా 9 తేదీ జరగ బోవు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అంబెడ్కర్ జీవితచరిత్ర ప్రదర్శనకు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ చేతుల మీదుగా జంగాలగుంట గ్రామంలోని అంబేద్కర్ కమిటీ సభ్యులకు రూ.50వేలు చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ గౌతం ట్రస్ట్ అధ్యక్షులు వల్లూరు రాజా, అంబేద్కర్ సంఘం సభ్యులు కన్నం బాకం మునిరత్నం, మునస్వామి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రం ఆధ్వర్యంలో 8వ జన్ ఔషధీ దివస్-2026 కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత మెడికల్ హెల్త్‌చెక్-అప్ శిబిరాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిపట్టణం ముత్యాల మ్మ గుడి వీధి, ఏడు గంగమ్మ గుడి పక్కన ఉన్న ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ కే. వెంకట భాస్కర్, ఎంబిబిఎస్, ఎండీ, జనరల్ సర్జన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్, బీడబ్ల్యూఎఫ్ డిస్పెన్సరీ, శ్రీకాళహస్తి వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు చంద్రప్ప, ఏపీ ఫార్మా కౌన్సిల్ సభ్యుడు రాము, శ్రీకాళహస్తి మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, ఉపాధ్యక్షుడు చక్రపాణి, ఫార్మసిస్ట్ అరుణ, షాప్ ఓనర్ డా.సూర్య పాల్గొన్నారు. శిబిరంలో ఉచితంగా షుగర్ పరీక్షలు, రక్తపోటు (బీపీ) పరీక్షలు నిర్వహించడంతో పాటు బరువు పరిశీలించి డాక్టర్‌లు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.

తిరుపతి ప్రజలకు హెమటాలజీ వైద్య సేవలు

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి ప్రజలకు హెమటాలజీ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కేఆర్‌హాస్పిటల్ అధినేత, జనరల్ సర్జన్ డాక్టర్ కాపీరెడ్డి రమేష్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు గురువారం టీఎంసీ సర్కిల్లో కేర్ హాస్పిటల్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యశోద హాస్పిటల్స్ ప్రముఖ హెమటాలజీ నిపుణుడు డా.కరణం అశోక్‌కుమార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, ప్రతినెల మొదటి గురువారం కే.ఆర్ హాస్పిటల్ ఆయన రోగులను పరిశీలించి వైద్యసేవలు అందిస్తారన్నారు. అనంతరం డా.కరణం అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతానికి చెందినవాడినని, సొంత ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతినెల తిరుపతికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కదిరికి చెందిన 8 ఏళ్ల బాలిక పుట్టుకతో వచ్చే తలసీమియావ్యాధితో బాధపడుతూ సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో తనను సంప్రదించిందన్నారు. ఆ బాలికకు అలోజినిక్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే పరిష్కారమని గుర్తించి, తల్లిదండ్రులతో చర్చించి మూడు సంవత్సరాల క్రితం విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు రక్త మార్పిడి అవసరం లేకుండా ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఇప్పటివరకు 450 మందికి పైగా రోగులకు విజయవంతంగా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. మేనేజర్ సి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, సెంటర్ ఇన్‌చార్జ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు అండగా నిలవండి.. కమిషనర్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: బంగారు కుటుంబాలకు మార్గదర్శులు అండగా నిలవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. గురువారం జీవకోనలోని విశ్వంస్కూల్ నందు నగర పాలక సంస్థ, ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాను కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని బంగారు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మార్చేందుకు మార్గదర్శులు ముందుకు వచ్చి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు. ఈ మేళాకు సుమారు 300 మంది హాజరు కాగా అందులో 200వంది బంగారు కుటుంబాల వారు ఉన్నారని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న వారికి పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించానున్నారని తెలిపారు. మంచి కంపెనీ లు అర్హులైన వారికి యాజమాన్యాలు అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటి ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, ప్రయివేట్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రెవిన్యూ అధికారి రవి, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్య నేరం

శాంతిపురం, మేజర్‌న్యూస్: చిత్తూర్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతిపురం మండల పరిధిలో బహిరంగ

ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టుటకు రాళ్లబుడుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ సందర్భంగా మండలంలోని పలు ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న 10 మంది వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పై వ్యక్తులను గురువారం కుప్పం సెకండ్ క్లాస్ న్యాయమూర్తి సమక్షంలో హాజరు పరచగా, ఇది వారి మొదటి తప్పిదమని పరిగణించి భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడ కూడదని కఠినంగా హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరిపై రూ.1000 చొప్పున జరిమానా విధించబడింది. శాంతిపురం మండల ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా ఉండాలని రాళ్లబుడుగూరు పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాళ్ళబుడుగురు ఎస్సై నరేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానం పారిశుద్ధ్య కార్మికులకు నెల జీతం బోనస్ ఇవ్వాలి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నిరంతరం శ్రమించి., పగలు, రాత్రి , తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి సపాయికర్మచారులు చేసిన కష్టానికి ప్రతిఫలంగా ఒక నెల బోనస్, 2 వీక్ ఆఫ్‌లో ప్రకటించాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్‌డిమాండ్ చేశారు.

ఆయన మాట్లాడుతూ మహోన్నతమైన కార్యక్రమానికి ఎక్కడ ఆటంకం కలగకుండా ఒక కార్యక్రమం తర్వాత మరొక కార్యక్రమం జరిగిన, ప్రతి ఒక్క కార్యక్రమానికి శుభ్రత విషయంలో ముందస్తుగా నిలిపారు. ఈ శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమైనప్పటి నుండి కంటిమీద కులుకు లేకుండా ప్రతిరోజు దేవుళ్ళు 4 వీధుల్లో ఊరేగింపుతో మొదలై, శివరాత్రి ఉత్సవాలు, తేరు ఉత్సవాలలో, తెప్ప ఉత్సవాల్లో, దేవుడి పెళ్లి ఉత్సవాల్లో, దేవుడు కొండ చుట్టూ ఉత్సవాల్లో, ఇలా ప్రతి కార్యక్రమంలో శుభ్రత విషయంలో ఎక్కడ లోటు రాకుంటా తమ కర్తవ్యాన్ని నిర్వహించిన సఫాయి కర్మచార్యులు మనోభావాలను పెంపొందించే విధంగా ప్రభుత్వాధికారులు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

బహుజన సేన, ప్రజాసంఘాల ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష

కుప్పం, మేజర్‌న్యూస్: రామకుప్పం సాంఘిక సంక్షేమ భూమి ఆక్రమణకు వ్యతిరేకంగా భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో బహుజన సేన, ప్రజాసంఘాల' ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ రామకుప్పం మండలం, బందర్లపల్లి సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణను నిరసిస్తూ కుప్పం పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ ప్రజా సంఘ నాయకులు ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రామకుప్పం మండలం, బందర్లపల్లి సమీపంలోని సర్వే నెంబర్: 577/7లో గల 1.10 ఎకరాల భూమిని గతంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం కోసం ప్రభుత్వం కేటాయించింది. అయితే, ప్రస్తుతం కొంతమంది భూబకాసురులు ఆ స్థలాన్ని కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. దీని పై బహుజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఈ అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ మరియు స్థానిక తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా, క్షేత్రస్థాయిలో ఎటువంటి మార్పు రాలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి బహుజన సేన నాయకత్వం , ఎమ్మార్పీఎస్ , మరియు బంజారా సేవా సంఘం నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. నిరసన స్థలానికి చేరుకున్న పోలీసులు, సెక్షన్ 30 అమలులో ఉన్నందున దీక్షను విరమించుకోవాలని కోరారు. దీని పై నాయకులు స్పందిస్తూ.. తాము కేవలం ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నామని, సానుకూల పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.తహశీల్దార్ స్పందించి, వివాదాస్పద భూమిని సర్వే చేయిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు ప్రస్తుతానికి దీక్షను విరమించారు. అయితే, న్యాయం జరగని పక్షంలో ఈ ఉద్యమాన్ని జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని కుప్పం నియోజకవర్గ ప్రజా సంఘల (జెఎసి) నాయకులు హెచ్చరించారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలి. జిల్లా ఎస్పీ తుషార్ దూడే పిలుపు

పలమనేరు మేజర్ న్యూస్ : సమాజ అభివృద్ధిలో యువత పాత్ర చాలా ముఖ్యమని వీరు మాదకద్రవ్యాల జోలికి పోకుండా స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి పిలుపునిచ్చారు. పలమనేరులోని మదర్ తెరిసా విద్యాసంస్థలు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి పాల్గొని మాట్లాడుతూ... యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని చెడు అలవాట్లు జోలికి వెళ్లకుండా ఎదగాలని స్త్రీల భద్రత విషయంలో బాధ్యతతో వ్యవహరించాలని యువతకు పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు ప్రదర్శించిన మారకద్రవ్యాల జోలికి పోవద్దు అనే ముకాభినయం స్క్రిప్ట్ అందరిని అలరించాయి. మదర్ తెరిసా యాజమాన్యం విద్యార్థులకు కొంతమంది ఉద్యోగస్తులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ ఎస్పి తుషార్ దూడే చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే తో పాటుగా ట్రైనీ ఐపీఎస్ తరుణ్ పావ, పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, సిఐలు మోహన్ రెడ్డి, రాంభూపాల్, ఎస్సైలు స్వర్ణ తేజ, హెచ్వోడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పంగురు జెడ్పీ హై స్కూల్‌కు రూ.3.50 లక్షలు విరాళం

-- శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి.

ఏర్పేడు మేజర్ న్యూస్ :

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం, పొంగూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి తన సొంత నిధులతో రూ.3,50,000 ఖర్చు చేసి సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు రేకుల షెడ్డుతో కూడిన శాశ్వత స్టేజ్‌ను నిర్మించి ప్రభుత్వ పాఠశాలకు అంకితం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తన తల్లిదండ్రులు కీర్తిశేషులు గంగలపూడి పుల్లారెడ్డి, సుందరమ్మ జ్ఞాపకార్థంగా చేపట్టడం విశేషం. వివరాల్లోకి వెళితే, పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్కూల్‌లో స్టేజ్ అవసరాన్ని వివరించగా, వెంటనే స్పందించిన శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి స్టేజ్ నిర్మాణం నా సొంత నిధులతో చేస్తాను అంటూ ముందుకొచ్చారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సదుపాయాల కల్పనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రూ.3.50 లక్షల వ్యయంతో రేకుల షెడ్డుతో కూడిన పక్కా స్టేజ్ నిర్మాణాన్ని పూర్తి చేసి, పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం స్టేజ్‌ను విద్యార్థులకు అంకితం చేస్తూ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన ప్రోత్సాహం ఇస్తే వారు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం అవుతారని తెలిపారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఎండలోనే కార్యక్రమాలు నిర్వహించాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త స్టేజ్‌తో ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు సౌకర్యంగా నిర్వహించుకోగలమని తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలకు ఈ సదుపాయాలను అంకితం చేసిన శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

పాఠశాలలు నర్సింగ్ కళాశాలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు గ్రామాలలో మహిళా పోలీసులు పోలీసు అధికారుల సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా గురువారం నర్సింగ్ కళాశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. మహిళల భద్రత, వారి హక్కులు, స్వీయ రక్షణ చర్యలు, సమాజంలో పెరుగుతున్న మహిళలు చిన్నారులపై జరుగుతున్న నేరాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా "శక్తి యాప్" వినియోగ విధానం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం పొందే విధానం వివరించబడింది. సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు, వాటి దుష్ప్రభావాలు, నకిలీ ఖాతాలు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచారం రక్షణ వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు ఇవ్వబడినవి. ప్రస్తుతం సమాజంలో చోటుచేసుకుంటున్న మహిళలు, చిన్నారులపై జరిగిన కొన్ని ఘటనలు మరియు కేస్ స్టడీలు ఉదాహరణగా వివరించి, అప్రమత్తత ఎంత ముఖ్యమో తెలియజేశారు. నైతిక విలువలు, కుటుంబ బంధాల పరిరక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరాన్ని విద్యార్థినులకు సూచించారు. అత్యవసర సమయంలో వినియోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్లు 112 (ఎమర్జెన్సీ పోలీస్), 181 (మహిళల హెల్ప్‌లైన్) తదితర సేవల గురించి వివరించబడింది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ భద్రతపై అవగాహన పెంపొందించుకొని, ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించబడింది. జిల్లా పోలీసులు మహిళల రక్షణకు ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తున్నారని తెలియజేశారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ : ఎస్సై కె. శ్రీకాంత్

ఓజిలి,మేజర్ న్యూస్: ప్రజల భద్రత,నేరాల నియంత్రణ కోసమే నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు, ప్రజారక్షణ కోసమే

కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని ఓజిలి ఎస్ఐ కె.శ్రీకాంత్ పేర్కొన్నారు. ఓజిలి మండల పరిధిలోని అత్తివరం గ్రామంలో గురువారం ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు , రూరల్ సీఐ సంగమేశ్వరరావు ఆదేశాల మేరకు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఓజిలి ఎస్సై శ్రీకాంత్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది గ్రామాన్ని చుట్టుముట్టి, అణువణువూ గాలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామంలోని పలు గృహాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడ నివసిస్తున్న వ్యక్తుల వివరాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేయడంతో పాటు, వారు ఎక్కడి నుండి వచ్చారు? ఇక్కడ ఏ పనులు చేస్తున్నారు. అనే అంశాలపై ఆరా తీశారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూగ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ఉండేందుకే ఈ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. అపరిచిత వ్యక్తులకు సరైన

ఆధారాలు లేకుండా ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. నేర రహిత సమాజ స్థాపన కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు.

ప్రజల్లో పోలీస్ పై విశ్వాసం పెంపొందించి, గ్రామాల్లో ప్రశాంత, భద్రతా వాతావరణం నెలకొల్పుతామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనాలపై ప్రజలు మహిళలు అప్రమత్తంగా ఉండాలి

- నాయుడుపేట అర్బన్ సి.ఐ. వెంకటేశ్వర్లు

నాయుడుపేట, మేజర్ న్యూస్: ప్రయాణాల్లో అప్రమత్తతే నేరాల నియంత్రణకు శ్రీరామరక్ష అని నాయుడుపేట అర్బన్ సి.ఐ. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాయుడుపేట బస్టాండ్ ఆవరణలో మహిళా ప్రయాణికులకు దొంగతనాలు, సైబర్ నేరాలు మరియు చైన్ స్నాచింగ్‌ల పట్ల ముందస్తు జాగ్రత్తలపై ఆయన ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ, దొంగతనం జరిగిన తర్వాత బాధపడడం కంటే, ముందస్తుగా చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రయాణాల్లో ఉన్నప్పుడు ప్రయాణాల్లో విలువైన నగలు, చైన్ స్నాచింగ్‌ల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి లు లేదా వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రదేశాలలో తమ బ్యాగులు మరియు వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. నేరాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. వెంకటేశ్వర్లుతో పాటు పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.